రోజంతా వాన..

పట్టణంలో కురుస్తున్న వర్షం

దుమ్ముగూడెం : పంటపాలాల్లో చేరిన వర్షపునీరు

అశ్వారావుపేట టౌన్, జూన్ 30 : అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా మండలంలో జల్లులతో కూడిన వర్షం కురుస్తున్నది. ఆదివారం తెల్లవారు జాము నుంచి కురిసిన వర్షానికి పట్టణ రహదారులు చిత్తడిగా మారాయి. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. మరో రెండు రోజులు పాటు ఇదే తరహా వాతావరణం ఉండనుండడంతో వ్యవసాయ పనులకు అనుకూలమని రైతులు పనులకు సిద్ధమయ్యారు.

అన్నపురెడ్డిపల్లిలో...

అన్నపురెడ్డిపల్లి, జూన్ 30 : మండల వ్యాప్తంగా ఆదివారం ఎడతెరిపిలేని ఓమోస్తారు వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి మొక్కలు, వరి నారుమడులు ప్రాణం పోసుకున్నాయి. పత్తి మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. రైతులు వ్యవసాయ పనులను ముమ్మరంగా చేపట్టారు. పొలాలను వరి నాటుసిద్ధం చేస్తున్నారు.

ఆళ్లపల్లిలో...

ఆళ్ళపల్లి, జూన్ 30: మండల కేంద్రంలో ఆదివారం ఉదయం నుంచి ఓ మోస్తారు వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు మట్టి రోడ్లన్నీ బురదమయమయ్యాయి. వర్షాలు పడుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వర్షంతో బురదమయమైన మర్కోడు ఎస్సీ కాలనీ రోడ్డు..

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం, జూన్ 30: మండలంలో ఆదివారం 38.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా వర్షం కురుస్తుండడంతో ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు బయటకు రాలేదు. చాలారోజుల తర్వాత వర్షం కురవడంతో రైతులు పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

కరకగూడెంలో..

కరకగూడెం, జూన్ 30: మండల వ్యాప్తంగా శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు వర్షం కురిసింది. కురుస్తున్న వర్షానికి ప్రజలు ఇంటికే పరిమితమయ్యారు. రైతులు వర్షాలకు పొలం పనుల్లో బిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే రైతులు నార్లు పోసుకుని దుక్కులు దున్నుకుంటున్నారు. మరో 3 రోజుల పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

శకుంతల సేవలు అభినందనీయం

టేకులపల్లి, జూన్ 30 : గిరిజన మారుమూల కుటుంబంలో జన్మించి గ్రామీణ ప్రాంతాల్ల వైద్యసేవలు అదించిన హెల్త్ సూపర్‌వైజర్ ఈసం శకుంతల సేవలు అభినందనీయమని పీహెచ్‌సీ డాక్టర్ కె.దినేశ్ అన్నారు. ఆదివారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో పార్వతి, సీతమ్మ, భద్రమ్మ, సత్యవతి, దేవా, హరికృష్ణ, చంద్రకళ, దయామణి, తెరోజా, శ్రీనివాస్, విజయ, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

ఏఆర్ఎస్సైకి సన్మానం

లక్ష్మీదేవిపల్లి, జూన్ 30 : మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు బెటాలియన్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఏఆర్ఎస్సై నారాయణరాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు అబ్దుల్ రషీద్, జవహర్‌లాలవ, ఆర్ఐలు రాంబ్రహ్మం, జీవీ రామారావు, స్వామి, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

అధికారుల మన్ననలు పొందినప్పుడే ఆనందం

పర్ణశాల, జూన్ 30: ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పదని, ఉద్యోగం చేసినన్ని రోజులు అధికారుల చేత ప్రశంసలు పొందినప్పుడే చేసిన ఉద్యోగానికి సార్థకత లభిస్తుందని భద్రాచలం ఏటీడీవో నరసింహారావు అన్నారు. ఆదివారం మండలంలోని మంగవాయి బాడవ బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కామాటిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న కల్లూరి నీలమ్మ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గురుకులం ఏవో కృష్ణార్జున, హెచ్ఎం వీరకుమార్, సర్వేశ్వరదొర, నారాయణ, రంగయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

4న రైతుల సమావేశం

అశ్వారావుపేట టౌన్, జూన్ 30 : ప్రభుత్వం నిర్వహించే రైతు బరోసాపై ఈ నెల 4న రైతుల సమావేశం నిర్వహించనున్నట్లు అశ్వారావుపేట సొసైటీ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ ఆదివారం స్పష్టం చేశారు. ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఈ సమావేశం రైతువేదికలో జరుగుతుందని రైతులు పాల్గొని సూచనలు, సలహాలు అందించాలని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మణుగూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పంపన సత్యనారాయణ** S/o: **పంపన సూర్యనారాయణ, వయస్సు : 60**సం॥లు,**వృత్తి :** వ్యవసాయం, **నివాసం:** మొండికుంట గ్రామం, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిస్ట్రారు, ఖమ్మం, బూర్గంపాహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలో గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, ప్రజాపరిషత్ నెల్లిపాక శివారు మొండికుంట గ్రామపంచాయితీకి చెందిన ఇంటి నెం. 8-26నకు సంబంధించిన ఖాళీ స్థలము విస్తీర్ణము : (142X42) =676.33 చ॥గ॥ లు, **డాక్యుమెంట్ నెం. 140/2024,** ఖాళీ స్థలమునకు హద్దులు :**తూర్పు :** పర్వత సంజీవరావు గారి ఇల్లు, **పడమర :** పర్వత బ్రదర్స్ మరియు యాసా సాంబిరెడ్డి ఇంటి స్థలము, **ఉత్తరం :** కొడెం సుదర్శన్ కొడెం సాంబయ్య ఇంటి స్థలము మరియు 12 అడుగుల దారి, **దక్షిణము :** గూడూరు మల్లారెడ్డి, కుంట లక్ష్మమ్మ.
పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
*I, AYULURI CHINABASWI REDDY, CHANGED MY NAME AS **AYULURI CHINNABASVI REDDY** S/O. AYULURI SESHI REDDY, R/O. H NO.7-57, KURNAVALLI, TALLADA, KHAMMAM DIST- 507167 KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రామయ్య సేవలో ఐటీడీఏ పీవో

రామయ్యను దర్శించుకున్న ఐటీడీఏ పీవో రాహుల్ దంపతులు

భద్రాచలం, జూన్ 30: భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని ఆదివారం భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్థంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న భద్రుని కోవెలను, లక్ష్మీతాయారమ్మవారి సన్నిధిని, ఆంజనేయ స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం, స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. ఆయన వెంట దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి, ఈఈ రవీందర్‌రాజు, వేద పండితులు ఎల్ఆర్‌కే ప్రసాద్, ఎస్టీజీ కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

గుండెపుడి రైతుల ధర్నా

జూలూరుపాడు, జూన్ 30 : సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా మండలంలోని చెరువులను నింపి సాగునీరు, తాగునీటి వసతి కల్పించాలని కోరుతూ మండల పరిధిలోని గుండెపుడి గ్రామానికి చెందిన రైతులు సమీపంలోని సీతారామప్రాజెక్ట్ కెనాల్ వద్ద ఆదివారం ధర్నా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని చెరువులు నింపుకుంటూ పోయేలా చేసిన డిజైన్‌ను ప్రస్తుత ప్రభుత్వం మార్చి జూలూరుపాడు నుంచి వైరా, పాలేరు చెరువులు నింపేలా కాలువ నిర్మాణానికి నిధులు కేటాయించారని అన్నారు. దీంతో జూలూరుపాడు మండల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన డిజైన్ ప్రకారమే కాలువల ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు పొన్నెకంటి వెంకటయ్య, కొమ్మినేని కృష్ణమూర్తి, నరేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'కి అధికారులందరూ హాజరుకావాలి

కొత్తగూడెం టౌన్, జూన్ 30 : కలెక్టరేట్‌లో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు వ్యాసరచన పోటీలు

బహుమతులు అందజేస్తున్న డీఎం రామారావు

భద్రాచలం, జూన్ 30: టీజీ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు భద్రాచలం ఆర్టీసీ డిపో వారి ఆధ్వర్యంలో ఆదివారం ''లక్షే లక్ష్యం'' అనే అంశంపై ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన అనూష, సౌమ్య, పుష్పరాజ్, సాయి, మన్వితకు బహుమతులను ఆర్టీసీ డీఎం వీ రామారావు చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో సీఐ గౌతమి, ఎఎంఎఫ్ వెంకటేశ్వరరావు, అల్లం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంగన్‌వాడీల శిక్షణా తరగతులు

శిక్షణా తరగతుల్లో పాల్గొన్న అంగన్‌వాడీలు

బూర్గంపాడు, జూన్ 30: అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని టీచర్లకు శుక్రవారం తాళ్ల గొమ్మూరులో శిక్షణ ప్రారంభించారు. ఈ శిక్షణలో మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులకు బోధించే అంశాల గురించి, ఆటపాటలతో విద్య, మానసిక ఎదుగుదల సామర్థ్యం గురించి టీచర్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్, ఎన్‌జీవో సంస్థ ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఈపీ ఆపరేటర్ ట్రైనీ రాత పరీక్ష

పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశీలిస్తున్న డైరెక్టర్(పా) శ్రీనివాస్

కొత్తగూడెం సింగరేణి, జూన్ 30 : సింగరేణి సంస్థలో మణుగూరు ఏరియాలో ఖాళీగా ఉన్న ఈపీ ఆపరేటర్ ట్రైనీ పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులు పర్యవేక్షణలో ఈ పరీక్షా కేంద్రాన్ని డైరెక్టర్(పా) ఎన్‌వీకే శ్రీనివాస్ పరిశీలించారు. మొత్తం వంద పోస్టులను భర్తీ చేసేందుకు డ్రైవింగ్ ప్రొఫిషియెన్సీ టెస్టులో ఉత్తీర్ణులైన 828మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేయగా 826 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్ష ఫలితాలను పరీక్ష జరిగిన రోజు రాత్రి హెడ్డాఫీస్ ప్రధాన గేటు వద్ద నోటీసు బోర్డులో, సింగరేణి వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నట్లు తెలిపారు. డైరెక్టర్(పా) వెంట జీఎం ఐటీ రాంకుమార్ రావు, డీజీఎం పర్సనల్ వేణుగోపాలరావు, డీజీఎం విజిలెన్స్ వీఎన్ వీఎస్ఆర్ శాస్త్రి, విజిలెన్స్ ఆఫీసర్ షాకీర్ మొహినుద్దీన్, ఎస్ఎస్‌వో జాకీర్ హుస్సేన్, పర్సనల్ మేనేజర్ ప్రకాశరావు, డీవైపీఎంలు డి.నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, డీవై మేనేజర్ ఎన్.చంద్రశేఖర్, మహిళా కాలేజీ ప్రిన్సిపాల్ శారద, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

రామయ్యకు బంగారు పుష్పాలతో పూజలు

స్వామివారికి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, జూన్ 30: భద్రాద్రి దివ్యక్షేత్రంలో ఆదివారం అంతరాలయంలోని మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన జరిపారు. ఉదయం అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య పూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకొచ్చి, శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం నిర్వహించి, కల్యాణంలో పాల్గొన్న వారికి స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రైతు భరోసాపై అభిప్రాయాల స్వీకరణ

రైతుల నుంచి సూచనలు స్వీకరిస్తున్న డీఏవో బాబురావు

గుండాల, జూన్ 30: సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా వర్తింపజేయాలని మండలంలోని రైతులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతు భరోసా సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు రైతుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. ప్రతి రైతుకు కేసీఆర్ ప్రభుత్వం అందించిన విధంగానే రైతు పెట్టుబడి సాయం అందించాలని రైతులు అధికాంగా తీర్మానించారు. కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతు భరోసా అందించాలని వారు కోరారు. మండలంలో రైతు భరోసాపై ఐదెకరాలు, పది ఎకరాలు అనే ఆంక్షలు విధించకుండా అందరికి వర్తింపజేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, ఆళ్లపల్లి ఎంపీపీ కోండ్రు మంజుభార్గవి, ఏడీఏ తాతారావు, జిల్లా కో-సొసైటీ ఎడిటర్ సోమయ్య, డీసీసీబీ మేనేజర్ నాగరాజు, ఏఈవో లెనిన్, బాలరాజు, సీఈవో రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ మార్కెట్‌కు ఎరువులు!

ఏజెన్సీ ప్రాంతంలో యథేచ్ఛగా వ్యాపారం

నిబంధనలు పాటించని వ్యాపారులు

లక్ష్మీదేవిపల్లి, జూన్ 30 : మండలంలో మారుమూల గిరిజన ప్రాంతమైన బంగారుచెలకలో ఎరువుల షాపుల యజమానులు ఇష్టానుసారంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. అడిగేవారు ఎవరూ లేకపోవడంతో గిరిజన ప్రాంతంలో ఉన్న రైతులకు, ఎరువుల షాపుల యజమానులు ఆడిందే ఆట పాడిందే పాట లాగా వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వ్యాపారులు ఏదిచెబితే అదే నడుస్తుంది. ఆదివారం ఓ ఎరువుల షాపు వద్దకు 3 లారీలు వచ్చాయి. అయితే నిబంధన ప్రకారం లారీలో వచ్చిన ఎరువులను గోడౌన్‌లో దింపాలి. దింపిన తర్వాత స్టాక్ బోర్డు పెట్టి ఎరువుల వివరాలను బోర్డు పైన రాయాలి. అలాగే బిల్లుల ద్వారా ఎరువుల బస్తాలను రైతులకు అందించాలి. కానీ ఇక్కడ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా లారీ నుంచి నేరుగా ట్రాక్టర్లు, బొలోరో బండ్లలో ఎలాంటి బిల్లులు లేకుండా కొంతమంది దళారులకు ఎరువులను బ్లాక్ మార్కెట్లకు తలరించేందుకు పంపిణీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ జరుగుతున్న తంతును కొందరు రైతులు బహిరంగంగానే ఎరువులను బ్లాక్ మార్కెట్లకు తరలిస్తున్నారని చెప్పకోవడం కొసమెరుపు. ఈ విషయమై ఏవో రాకేష్‌ను వివరణ కోరగా... సంబంధిత షాపు యజమానికి సంబంధించిన స్టాక్‌తోపాటు నిబంధనలకు విరుద్ధంగా ఎరువులను పంపిణీ చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

టీబీజీకేఎస్ కేంద్ర నూతన కమిటీ ఎన్నిక

కూసన వీరభద్రం

తుమ్మ శ్రీనివాస్

గడప రాజయ్య

రామవరం, జూన్ 30 : తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా కేంద్ర కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కేంద్ర ఉపాధ్యక్షుడిగా కూసన వీరభద్రం, కార్పొరేట్ ఉపాధ్యక్షుడిగా తుమ్మ శ్రీనివాస్, ఏరియా ఉపాధ్యక్షుడిగా గడప రాజయ్యను నియమిస్తూ టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తమపై నమ్మకంతో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు మిర్యాల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి చేయూత

చుంచుపల్లి, జూన్ 30 : మండలంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మేదరి మహమద్దీన్ ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు మూడ్ జయరాంనాయక్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. క్వింటా బియ్యంతోపాటు రూ.2 వేల సాయం అందించారు. ఆయన వెంట టేకులపల్లి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా రాజానాయక్, కిరణ్, వంశీ, రఘు, నవీన్, మహేశ్ ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కొత్తగూడెం టౌన్, జూన్ 30 : మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 12వ వార్డులో శ్రీరాములు రాయమల్లు చారిటబుల్ ట్రస్టు(ఎస్ఆర్ఆర్) ఆధ్వర్యంలో సుమారు వంద మంది నిరుపేద విద్యార్థులకు ఆదివారం నోట్ పుస్తకాలు, ఇతర స్టేషనరీ పంపిణీ చేశారు. ట్రస్టు నిర్వాహకులు శ్రీరాముల విశ్వనాథ్, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాయలింగు, బండి భాస్కర్, అనుదీప్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, సమాజానికి మంచిపేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వెంకట్, మర్రి కృష్ణ, సంపత్, డేవిడ్, మెల్లం పురుషోత్తం, వేణు, రమేష్, సిరి, రాందేవ్, వీరు, రామకృష్ణ, కల్తి శ్రీను, కృష్ణ, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తుల రద్దీ

పాల్వంచ, జూన్ 30 : మండలంలోని కేశవాపురం-జగన్నాథపురం గ్రామాల మధ్యలో వెలిసిన శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. ఆదివారం రోజంతా వర్షం కురుస్తూనే ఉన్నా కానీ భక్తుల రద్దీ మాత్రం తగ్గలేదు. జోరువానలో సైతం భక్తిభావం తగ్గలేదు. ఆలయ పరిసరప్రాంతాలు మొత్తం భక్తులతో కిటకిటలాడాయి. కేటీపీఎస్‌కు చెందిన 41మంది ఉద్యోగ విరమణ పొందడంతో వారంతా అమ్మవారిని దర్శించుకునేందుకు రావడంతో రద్దీ మరింత పెరిగింది.

ముగిసిన తెలంగాణ దశాబ్ది నాటకోత్సవాలు

బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

పాల్వంచ, జూన్ 30 : పాకాలపాటి కృష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ హైదరాబాద్ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మూడ్రోజులుగా జరుగుతున్న నాటకోత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరిరోజు మధిర రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాక కృష్ణప్రసాద్, ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండల నర్సింహారావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కళాకారులను సత్కరించి వారు ప్రదర్శించిన నాటకాలను ఆలస్తక్తిగా తిలకించారు. కార్యక్రమంలో కొండం వెంకన్న, పాకాలపాటి రోషయ్య చౌదరి, హరి, నాగరాజు, పుల్లయ్య, సీతారామారావు పాల్గొన్నారు.

నాన్‌టీచింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

టేకులపల్లి, జూన్ 30 : కేజీబీవీ హాస్టల్స్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ యూనియన్ జిల్లా కార్యదర్శి గోనెల రమేశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని హాస్టల్ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేశ్ మాట్లాడారు. సమస్యల పరిష్కరానికి జూలై 3న కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాలో కార్మికులు పాల్గొని విజవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ మండల కమిటీ అధ్యక్షుడు మదార్, నాన్ టీచింగ్ వర్కర్లు సునీత, విజయ, సాలమ్మ, ఉమా పాల్గొన్నారు.

టీ20 వరల్డ్‌కప్ సంబురాలు

సంబురాల్లో పాల్గొన్న స్థానికులు

కొత్తగూడెం అర్బన్, జూన్ 30 : టీ20 వరల్డ్‌కప్‌లో భారత్ జట్టు ఘన వియం సాధించిన సందర్భంగా గాంధీపథం ఆధ్వర్యంలో ఆదివారం సంబురాలు చేసుకున్నారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో స్వీట్లు పంపిణీ చేశారు. కప్ సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో చింతలచెర్వు గెర్షోమ్, జ్ఞాన వినోదిని, కృపాకర్, అనీల్, బుజ్జి, ఎలిజబెతవ, లీనా పాల్గొన్నారు.

రేపు సొసైటీ కార్యాలయంలో సమావేశం

దుమ్ముగూడెం, జూన్ 30: మండల కేంద్రమైన దుమ్ముగూడెం సొసైటీ కార్యాలయంలో జూలై 2వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు రైతుభరోసా పథకంపై సమావేశం నిర్వహించి రైతుల సలహాలు, సూచనలు తీసుకుంటారని సొసైటీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి తెలిపారు. మండలంలోని రైతులందరూ సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

చండ్రుగొండ, జూన్ 30 : అనారోగ్య కారణాలతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం మండలంలో వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు , పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... చండ్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన ఎస్‌కె గిడ్డేసాబ్(50) కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. శనివారం ఇంట్లో నుంచి పొలానికి వెళ్లి వస్తానని వెళ్లి ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ద్వారా ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం తిప్పనపల్లి శివారులోని అటవీప్రాంతంలో మేకలు కాపరులు ఉరేసుకొని వ్యక్తి చనిపోయిన విషయాన్ని గ్రహించి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో ఆత్మహత్యకు పాల్పడ్డది గిడ్డేసాబ్ అని నిర్ధారణకు కుటుంబ సభ్యులు వచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొత్తగూడెం టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

కేవోసీలో గ్రేడర్ దగ్ధం

దగ్ధం అవుతున్న గ్రేడర్

టేకులపల్లి, జూన్ 30 :